3 WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, జనవరి 10, 2025

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- డిజిటల్ హెల్త్ కార్డు, రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని.. చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 64వ డివిజన్ పరిధిలోని మడికొండ వినాయక నగర్ కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు స్మార్ట్ సిటీ నిధులు సుమారు రూ.3.5 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన చేశారు. డివిజన్లలో ప్రతి కాలనీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ల నిర్మాణం పనులు చెపడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తున్నామన్నారు. రూ.1కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన మంజూరు చేశామన్నారు. మడికొండ డంపింగ్ యార్డ్ త్వరలోనే షిఫ్ట్ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి గత లోకసభ ఎన్నికల్లోనే ఇచ్చారన్నారు. మడికొండ పెద్ద చెరువును సుందరీకరణ చేసి వాకింగ్ కు అనుగుణంగా ఉండేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, బైరి లింగమూర్తి, తొట్ల రాజు, వస్కుల నాగరాజు, కాజీపేట మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జారతి రమేష్ పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ తన 60వ పుట్టినరోజు సందర్భంగా సీకేఎం హాస్పిటల్ లో భారీ కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు షాబాద్ యోగి, షాబాద్ రణదీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీసాల ప్రకాష్ మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా జారతి రమేష్ 27, 28వ డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు దేవాలయాల అభివృద్ధికి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్, కూరగాయల మార్కెట్ బొడ్రాయి స్థాపన కోసం, కూరగాయల మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడిబోయిన గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు జారతి శ్రీనివాస్, పోలెపాక యాదగిరి, మిట్టపల్లి సంజయ్, షాబాద్ యోగి, రణదీప్, పోలెపాక యాకూబ్, కొమ్ము అమర్, పప్పు వేణు, జారతి అశోక్, జారతి చందర్, చైతన్య కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గు భారతీయ సాంప్రదాయం

■ చర్లపల్లి పాఠశాలలో ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ముగ్గు అనేది ఇంటి వాకిలి, ఇంటి లోపలా అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుంచి వస్తున్న భారతీయ సాంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా మహిళలు ముగ్గులను వేశారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న తల్లులకు గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తన సొంత డబ్బుతో బహుమతులుగా చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా నిగ్గుల శ్రీదేవి, బేబీ రాణి వ్యవహరించారు. ప్రథమ బహుమతి ముస్కే స్రవంతి, ద్వితీయ బహుమతి నవీన, తృతీయ బహుమతి గరిడే సోనీ అందుకున్నారు. బహుమతులను పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచ రాజకుమార్, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య తల్లులు, స్రవంతి, హారిక, నవీన, అంజలి కోమల, సోనీ, సుచిత, పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన జాటోతు హుస్సేన్ నాయక్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సర్వర్ ట్రాఫిక్ డిస్ట్రిబ్యూషన్‌కు కారణమవుతున్నందున, సిగ్నల్ కాలనీ సమీపంలో వరంగల్ నుంచి విజయవాడ వైపు వరంగల్ వైపు 2.0 కి.మీ.ల వద్ద మంజూరైన కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. మన్మధ తోట దగ్గర (వరంగల్ నుంచి విజయవాడ రూట్‌లో వరంగల్ వైపు 2.0 కి.మీల వద్ద) రైల్వే ట్రాక్ దిగువన ఇప్పటికే ఉన్న కల్వర్టుమినీ-బ్రిడ్జి నిర్మాణం వెడల్పు చేయాలన్నారు. జిల్లా లైబ్రరీ పక్కన రైల్వే స్టేషన్‌లో రైల్వే ట్రాక్‌కు దిగువన ఉన్న కల్వర్టు/మినీ-బ్రిడ్జి నిర్మాణం వెడల్పు చేయడం, రైల్వే ట్రాక్ ప్రక్కనే ఉన్న రహదారికి ఎటువంటి ఆటంకం కలగకుండా బంధం చెరువు అవుట్‌లెట్ వరంగల్ నుంచి విజయవాడ మార్గంలో విజయవాడ వైపు 1.0 కి.మీల వద్ద) రైల్వే ప్రాంగణంలో రైల్వే ట్రాక్ వెంట తుఫాను నీటి కాలువను నిర్మించాలని, నెక్కొండ, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్ రైల్వే స్టేషన్లలో ముఖ్యమైన రైళ్లు ఆగేలా చూడాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరారు. మహబూబాబాద్ మునిసిపల్ లిమిట్స్‌లో పై అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు.



# ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ (జీఎంహెచ్) హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్.బి విజయలక్ష్మి చేతుల మీదుగా శుక్రవారం ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్-2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఎన్ హెచ్ఎం హనుమకొండ జిల్లా ఉద్యోగులు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ భరతపురం సంధ్య , ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఓశపాక సందీప్ కుమార్, ఆకుల కుమార్, తౌటం సరుణ్, ఉద్యోగులు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# రేపు సిద్ధార్థలో ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఈ నెల 11న (శనివారం) మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నిర్వహించే ఈ ముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలకు మొదటి బహుమతి రూ.3016, రెండవ బహుమతి రూ.2016, మూడవ బహుమతి రూ.1016, కన్సోలేషన్ బహుమతులను ముగ్గురికి..రూ.516లను అందించబడును. అదేవిధంగా ప్రతి ఒక్కరికి బహుమతి అందించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1 (ఒంటి) గంట నుంచి ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళలందరూ మధ్యాహ్నం 12 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోగలరు. ముగ్గులకు కావలసిన రంగులు తీసుకొని రాగలరు.

# బీజేపీ మండలాధ్యక్షుడిగా నవీన్ రావు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల శాఖ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా ఊర నవీన్ రావు, జిల్లా కౌన్సిలర్ గా మిట్ట కుమార్ లు ఎన్నికయ్యారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎన్నికలను బీజేపీ జిల్లా కన్వీనర్ జన్ను మొగిలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు దగ్గర ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఆర్డీవోను కలిసిన జర్నలిస్ట్ సంఘం నేతలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఇటీవల నూతనంగా నియమితులైన టీయూడబ్ల్యూజే హెచ్-143 అర్బన్ కమిటీ నాయకులు శుక్రవారం మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అర్బన్ కమిటీ నాయకులకు ఆర్డీఓ శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్, అమ్మటి వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, సహాయ కార్యదర్శులు గుంటి శ్రీధర్, బండి రాజ్ కుమార్, జర్నలిస్ట్ పురుషోత్తం పాల్గొన్నారు.